## Song 1:

జయహో జయ జయ శ్రీ సాయినాధ
జయహో జయ జయ ఓం సాయినాధ  "జయహో"

ఆశ్రిత వదనా ఓం సాయినాధా
అభయ ప్రదాతా శ్రీ సాయినాధా
ఆపద్బాంధవ జయ సాయినాధ
పాప సంహారా ఓం సాయినాధా  "జయహో"

పావన భరితా ఓం సాయినాధా
శిరిడీ వాసా శ్రీ సాయినాధా
ఆర్త జనావన జయ సాయినాధా
అంజలి గొనుమా ఓం సాయినాధా  "జయహో"

బ్రహ్మ స్వరూపా ఓం సాయినాధా
విష్ణు స్వరూపా శ్రీ సాయినాధా
ఈశ్వర రూపా జయ సాయినాధా
శ్రీ దత్తరూపా ఓం సాయినాధా  "జయహో'

కాషాయాంబర ఓం సాయినాధా
కరుణా భరణా శ్రీ సాయినాధా
ఆపద్బాంధవ జయ సాయినాధా
మోక్ష ప్రదాతా ఓం సాయినాధా "జయహో"

దీన శరణ్య ఓం సాయినాధా
ద్వారకా మాయి శ్రీ సాయినాధా
ఆత్మ స్వరూపా జయ సాయినాధా
దివ్య స్వరూపా ఓం సాయినాధా  "జయహో"

నాధ స్వరూపా ఓం సాయినాధా
ప్రేమ స్వరూపా శ్రీ సాయినాధా
వేద స్వరూపా జయ సాయినాధా
జ్ఞాన ప్రదాతా ఓం సాయినాధా "జయహో"

## Song 2:

మహాదేవ పరామాత్మ స్వరూప షిరిడి వాస సాయి
పాహి ప్రభో జగదీశ్వర రూప లోకనాధ సాయి  "మహా"
ఓం శ్రీ సాయిరాం  జయ జయ సాయిరాం
జయ హే జయ జయ సాయి  "ఓం"

శాంత స్వరూపా సద్గురునాధా శిరిడినాధ సాయి
సత్య స్వరూపా శ్రీ గురుదేవా లోకనాధ సాయీ "ఓం"

పరబ్రహ్మవే సద్గురునాధా శిరిడినాధ సాయీ
పాహి హరే హర దైవ స్వరూపా లోకనాధ సాయీ "ఓం"

శేషసాయివే ఆపద్బాంధవ శిరిడినాధ సాయీ
సచ్చిదాత్మవే నిత్యానందా నిర్వికల్ప సాయీ "ఓం"

సద్గుణధామా నిర్గుణరామా శిరిడినాధ సాయీ
అంతర్యామివే ఆత్మస్వరూపా దివ్యరూపా సాయీ "ఓం"

దయాసిందువే దత్తాత్రేయా ధన్యమూర్తి సాయీ
యోగీశ్వర హర యోగరూపధర సాధురూప సాయీ "ఓం"

మహాదేవ పరామాత్మ స్వరూప షిరిడి వాస సాయి
పాహి ప్రభో జగదీశ్వర రూప లోకనాధ సాయి "మహా"

## Song 3:

రండి రండి రారండి శిరిడికేగుదాం
సాయినాధ మహరాజుని స్మరణ చేయుదాం

కఫిని వస్త్ర వేషధారి పాదస్పర్శతో పరమ పావనమ్మాయె శిరిడి క్షేత్రమే (2) ''రండి''

దత్తరూపుడండి స్వామి దైవమూర్తియే కన్నులారా కాంచుదాము రండి రండహో (2) ''రండి''

మహిమలెన్నో చుపు స్వామి మహిని ఏలగా వెలసినాడు భువినితాను స్వామి సాయిగా (2) ''రండి''

భక్త సులభుడంట స్వామి సాయి నాధుడే శరణు కోరినంత చాలు వరములిచ్చుగా (2) ''రండి''

రాముడైనా రహీమైనా శిరిడి నాధుడే జగము నేలు పరమాత్ముడు శేషసాయియే (2) ''రండి''

దేవదేవుడండి స్వామి సాయి నాధుడే నమ్మి కొలచినంత స్వామి చెంత చేరుగా (2) ''రండి''

నిత్యమయ్యా సత్యమయ్యా నీదు రూపమే ముక్తి మార్గమయ్యా నీదు నామ స్మరణమే (2) ''రండి''

మదిని నిలిచి సాయి భజన చేయరండహో భజన చేసి తరియించగ రారండహో (2) ''రండి''

సాయిరాం సాయిరాం స్వామి సాయిరాం సాయినాథ సాయినాథ శిరిడి సాయిరాం (2) ''రండి''

**Song 4:**

సాయిబాబా హరే సాయిబాబా
శ్రీ సాయిబాబా హరే సాయిబాబా

సద్గురువు నీవు కదా శ్రీ సాయిబాబా
ఎల్లప్పుడు కావవయ్యా శ్రీ సాయిబాబా
భక్తిమీర కొలుతు నిన్నే శ్రీ సాయిబాబా
మా మనసే నీ గుడిగా శ్రీ సాయిబాబా "సాయి"

నిన్నే నమ్ముకున్నాములే శ్రీ సాయిబాబా
తోడుగ నీ వుండవయా శ్రీ సాయిబాబా
చల్లని చూపులతో శ్రీ సాయిబాబా
దీనులను బ్రోవమయా శ్రీ సాయిబాబా "సాయి"

కోరగనే వరములిచ్చే శ్రీ సాయిబాబా
అఖిలమునే నడిపించే శ్రీ సాయిబాబా
శరణము కోరి నిన్నే శ్రీ సాయిబాబా
ఎలుగెత్తి పాడగనే శ్రీ సాయిబాబా
బంధములే వీడునులే శ్రీ సాయిబాబా "సద్గురువు"

**Song 5:**

షిర్డి సాయి మన పెన్నిధిరా చిత్తశాంతి మనకున్నదిరా
బాబా సాయి మన పెన్నిధిరా పరమ శాంతి మనకున్నదిరా
సాయిరాం షిర్డి సాయిరాం 2

గురుని నామమే వరవరశువురా కుటిలశక్తులను కూల్చునురా 2
సాయి నామమే చలిపేంద్రమురా 2
దేహతాపముల తీర్చునురా 2
సాయిరాం షిర్డి సాయిరాం 2

గురుని నామమే కరదీపికరా పరమ సత్పథము చూపునురా 2
సాయి నామమే సలిలధారరా 2

జ్ఞాన దాహమును తీర్చునురా  2
సాయిరాం షిర్డి సాయిరాం  2

గురుని నామమే వరమంత్రమురా విషయ వాంఛలను కూల్చునురా   2
సాయినామమే సాధనమ్మురా   2
మోక్షపదములో నిల్పునురా  2
సాయిరాం షిర్డి సాయిరాం 2

**Song 6:**

సాయిరామ్ అని తలచవే ఓ మనసా
సాయి ధ్యానమే కదా దివ్యపానము మనసా   "సాయిరామ్"
షిర్డిరామ్ జయజయ రామ్ జయజయ షిర్డీరామ్
జయజయ రామ్ షిర్డిరామ్ జయ సాయిరామ్          "షిర్డి"

జన్మజన్మల పాపరాశులసెల్లా
స్మరియించ దహియించు శ్రీ నాధుడు         "జన్మ"
బాబా .... బాబా అని పిలిచితే పలికేటి దేవుడు
బాబా.... బాబా....                        "సాయిరామ్"

దేవదేవుల శక్తి దత్తత్త బూని
దీనజనుల బ్రోచేటి దివ్యధాముడు
బాబా.... బాబా....  అని పిలిచితే పలికేటి దేముడు
బాబా.... బాబా.....           "సాయిరామ్"

**Song 7:**

నిన్నే మది నమ్మితి సాయిబాబా నన్నే అర్పించితి సాయిబాబా
బాబా హే సాయిబాబా

మనను నీ ధ్యానమందిరమే చేసినాను
హృదయమే నీ పూజా సదనమే చేసినాను  "మనసు"
పలికిన ప్రతి పలుకు ప్రార్దనగా చేసాను
దర్శనమును కోరి నీదు ద్వారముకడ నిలిచాను
ద్వారముకడ నిలిచాను               "నిన్నే"

కనుల నీరు నింపి నీ కరుణకు విలపించాను
తాపములను తీర్చు నీ దయకై తపియించాను  "కనుల"
అమలదృష్టితో నాపై అమృతమును కురియవా

జనన మరణ రహితమైన స్థానము కరుణించవా
స్థానము కరుణించవా "నిన్నే"

## Song 8:

నమోనమో శ్రీ సాయినాధా నమో దీననాధా
నమో దత్త సద్గురు స్వరూపా నమో సాయిబాబా
నమోనమో షిరిడిబాబా "నమో"

మనసు నిల్పి నిను మననము చేసిన
మాసిపోవులే మోహము
చేతులెత్తి నిను శరణు కోరితే
చెరిగిపోవు అజ్ఞానము "చేతు" "నమో"

నిండు మనసుతో నిను ధ్యానించిన
నిత్యమై నిలుచు శాంతము
భక్తితోడ నిను భావన చేసిన
భస్మమగునులే బంధము "భక్తి" "నమో"

## Song 9:

జయజయ జయ మనరే సాయిరాం
సాయినాధ జయమనరే సాయిరాం "జయ"

శిరిడిలో వెలిసావా సాయీరాం
మాపాలి దైవంగా సాయిరాం
భజనలు చేసెదము సాయిరాం
బాధలన్ని తీర్చవయా సాయిరాం "జయ"

కలియుగ అవతారం సాయిరాం
వరముల నీయవయా సాయిరాం
నిరతం నీ ధ్యానం సాయిరాం
మరువక చేసెదము సాయిరాం "జయ"

సమర్ధ సద్గురువే సాయిరాం
సచ్చిదానంద రూపా సాయిరాం
దత్తస్వరూపాయ సాయిరాం
దయతో బ్రోవుమయ సాయిరాం "జయ"

బ్రహ్మ స్వరూపాయ సాయిరాం

అభయము నీయవయ సాయిరాం
స్వామి సాయినాథాయ సాయిరాం
శిరిడీ క్షేత్రవాసా సాయిరాం ”జయ”

మోక్షము నీయవయ సాయిరాం
భక్తితోటి వేడెదము సాయిరాం
మహిమలు చూపవయా సాయిరాం
శరణని వేడెదము సాయిరాం ”జయ”

ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి 4

## Song 10:

బాబా శరణం వేడండి భవబంధాలను వీడండి
బాబా కధలే పాడండి బాబా సరియిక లేరండి
సాయి శరణం బాబా శరణం

బాబా అండకు చేరండి బాబా కరుణే కోరండి
బాబానే సెర నమ్మండి చింతలు చెంతకు రావండి
బాబానే ఇల కొలవండి బాబా నామం తలవండి
బాబా నీడనే నిలవండి పాపం తాపం గెలవండి
పాపం తాపం గెలవండి "సాయి"

షిర్డి బాటను తొక్కండి శిరసా మనసా మొక్కండి
ఆ గుడి మెట్లే ఎక్కండి అతడే దిక్కు మొక్కండి
సాయీ సాయని పిలవండి సాయి భజనలు చేయండి
సాయి లీలలు తెలియండి సర్వం సాయని సాగండి
సర్వం సాయని సాగండి "బాబా"

## Song 11:

అవునో కాదో చెప్పు నా బ్రతుకు ప్రశ్న ముడి విప్పు
అయితే చాలు కనువిప్పు అటుపై చేయను ఏ తప్పు
సాయి ఓ భాయి దయతో వినవోయి ”అవునో”

ఏమిటి జగము ఏమిటి జనము ఎవరూ నువ్వు నేను
గమ్యం ఏదో ధర్మం ఏదో ఎవరు చెప్పేవారు
మనుగడకోసం మాట మనసు మలినం చేయగ తప్పదు
జనం వచ్చినా ధనం వచ్చినా ఆ పని నాకే నచ్చదు
బ్రతుకు తెరువు అనుకున్నా రాజీపడలేకున్నా

సాయి ఓ భాయీ దయతో వినవోయి "అవునో"

ఎవరూ నాకు ఎదురేలేదు నేనే నాకొక బంధం
నాలో అహము దాటి ఇహము పెంచదు ప్రేమానందం
మహాశక్తిలా మనసున వున్న అశోకుడై పోతున్నా
పరశక్తిలా పలుకునవున్నా విరక్తిలో పడుతున్నా
తొలగించుము ఈ లోకం వెలిగించుము శుభదీపం
సాయీ ఓ భాయీ అభయం ఈవోయి "అవునో"

## Song 12:

చేరుకోనీ ఈ ద్వారకామాయి
యేలిక లిమ్మని నమ్మితి సాయి "చేరుకో"

పూజలు వ్రతములు సలుపగ లేను
భూమికతో ఎద నిలుపగ లేను
వేదాంతమ్ములు తెలియని నేను
నీ పాదకమలాలే శరణన్నాను "చేరుకో"

నా యెద శిరిడీగా అనుకొనవయ్యా
కన్నుల కోవెల వెలకొనవయ్యా
ఏదయా నీదయా దరిశనమీవయా
కరుణామృతమును కురిపించవయ్యా "చేరుకో"

## Song 13:

ఉయ్యాల లూగుతున్నాడు మా శేషసాయి
శయనించి ఊగుతున్నాడు "ఉయ్యాల"

అనంత శయనుడు ఆనంద రూపుడు
నాల్గు వేదములంటి నాల్గు మూరపట్టెపైన "ఉయ్యాల"

త్రిమూర్తి రూపుడే సాధు వేషధారియే
జీర్ణ వస్త్రముతోటి ముడులపైన ముడులువేసే "ఉయ్యాల"

సత్య స్వరూపుడే ద్వారకా మాయియే
చిద్విలాసము లొలుక తాను చిన్నారి బాలుడల్లె "ఉయ్యాల"

స్వామి సాయినాధుడే శిరిడి క్షేత్రవాసుడే
ఆది అంతయు మధ్య ఆదిశేష పాన్పు వేసి "ఉయ్యాల"

వైకుంఠ ధాముడే కైలాస వాసుడే
తన భక్తకోటికి కనువిందును చేయగ తాను "ఉయ్యాల"

సహస్ర నాముడే సచ్చిదానందుడే
గీతార్ధ సారమిచ్చు పరమాత్మ రూపుడల్లె "ఉయ్యాల"

లాలిజో లాలిజో లాలిజో లాలిజో
సాయిజో సాయిజో సాయిజో సాయిజో